ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

The Bombay Andhra Mahasabha & Gymkhana


నవంబర్ - 2011

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల ..

# దర్పణం



## బాలల దినోత్సవ సంచిక



## ప్రవాసాంధ్ర పితామహులు

### కీ॥ శే॥ సోమంచి యజ్ఞన శాస్త్రి

(ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా వ్యవస్థాపక సభ్యులు)

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.



## మా మాట



అందరికీ నమస్కారం..!

ముందుగా 9 అక్టోబర్ 2011 రోజున మహాసభ ఎన్నికలలో ఎంతో అత్మీయంగా మా అందరినీ గెలిపించినందుకు మీ అందరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

మీరు మా పై ఉంచిన నమ్మకానికి ధీటుగా, మేమంతా ఎంతో భాధ్యతావంతంగా ప్రవర్తిస్తూ, ముంబయిలో తెలుగు భాషా గొప్పదనాన్ని, తెలుగు జాతి గౌరవాన్ని తెలుగు కళా సంస్కృతుల్ని 'ఆంధ్ర మహాసభ' ద్వారా పరిపుంష్ఠ చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ యిస్తున్నాం. గత కాలపు స్మృతి వైభవాల్ని స్మరించుకుంటూ భవిష్యత్‌లో సభ ఆశయాల్ని సాకారం చేసేందుకు మీరు మా కిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుస్తామని సవినయంగా విన్నవించుకుంటున్నాం.

ఆంధ్ర మహాసభ వేదిక ఆధారంగా వస్తున్న '**దర్పణం**' ముంబయి తెలుగువారి మనోదర్పణం. కొన్ని అనివార్య కారణాలవల్ల గత కొద్ది రోజుల నుండి సంచిక వెలువడ లేక పోయినందుకు చింతిస్తున్నాము.

ఇకముందు ప్రతి సంచిక నెల మొదటి వారంలో మీ చేతుల్లో వుండే విధంగా రూపొందించేందుకు ప్రయత్నం చేస్తాము. ఆంధ్రమహాసభ ప్రాథమిక ప్రాధాన్యతలైన భాష, సాహితీ, కళ, క్రీడ, సంస్కృతుల పట్ల మేము పూర్తి అంకితభావంతో కృషి చేస్తామని హామీ ఇస్తున్నాం.

మిమ్మల్ని మేము కోరేదేమిటంటే.... మంచి కార్యక్రమాలు సూచించండి, మీ రచనలను, కవితలను, సూచనలను, సలహాలను, మీ అభిప్రాయాల్ని రాసి పంపండి. '**దర్పణం**' లో ప్రచురించడమే గాకుండా వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తాం.

సాధ్యమైనంత వరకు మీ అభిరుచులకు తగ్గ కార్యక్రమాల్ని రూపొందించేందుకు ప్రయత్నిస్తామనీ, మరొ సారి మీకు మనవి చేసుకుంటూ, అతి తక్కువ సమయంలో ఈ సంచికను రూపుదిద్దిమీ ముందుంచడానికి మాతో సహకరించిన కమిటీ సభ్యులు నడిమెట్ల యెల్లప్ప మరియు కొంకల థామస్ రెడ్డి గారికి మా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాము.

**పోతు రాజారాం**
**(అధ్యక్షుడు)**



**కె. బాబురావు**
**(ప్రధాన కార్యదర్శి)**

# మహాసభలో జరగబోయే కార్యక్రమాలు

## తేది 19-11-2011, శనివారం, సా॥ 6.00 గంటలకు “బాలల దినోత్సవం” వేడుకలు




ఆంధ్ర మహాసభ మరియు మహిళాశాఖ సంయుక్తంగా 19.11.2011 శనివారం సాయంత్రం 6.00 గంటలనుండి ‘బాలలదినోత్సవం’ వేడుకలు నిర్వహిస్తున్నాయి. 14 సంవత్సరములోపు బాలబాలికలచే ఫ్యాన్సీడ్రెస్సులు, నృత్యాలు,పాటలు, ఆటలు ప్రదర్శింప బడుతాయి. ఇందులో పాల్గొన్న బాల బాలికలకు బహుమతులుంటాయి. పాల్గొన దలచిన బాలబాలికలు 14 సంవత్సరంలోపు వయస్సు గల తెలుగు విద్యార్థులై యుండవలెను. ఔత్సాహకులైన విద్యార్థులు తమ పేర్లను ముందుగ పి. భారతలక్ష్మి (09320036339) ని గాని సోమల్ లత (09322706123) గారిని గానీ సంప్రదించగలరు.

## తేది 04-12-2011, ఆదివారం, సా॥ 6.30 గంటలకు “ఘంటసాల జయంతి” ఉత్సవాలు



అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల జయంతి ఉత్సవాలు తేది 04.12.2011 ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో నిర్వహించబడును. దశాబ్దాలు గడచినా ఘంటసాల పాటలకు చెవికోసుకునే వీరాభిమానుల సంఖ్యపెరుగుతునేయుంది. అలనాడు ఘంటసాల పాడిన మదుర గీతాలతో మిమ్ముల్ని వైమరిపింప జేసే హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత ఆర్కెస్ట్రా వారి “మ్యూజికల్ ఎక్స్ట్రా వెగాంజా” కు సభ్యులెల్లరూ అదిక సంఖ్యలో విచ్చేసి ఆనందించ గలరని మనవి.

# ‘మహాసభ’లో మహిళాశాఖ వారు నిర్వహించబోయే కార్యక్రమాలు

## తేది 22-11-2011, మంగళవారం, “కార్తిక దీపాలంకరణ”



తేది 22.11.2011 మంగళవారం మధ్యాహ్నం 4 గంటల నుండి కార్తీక బహుళ ద్వాదశి ని పురస్కరించుకొని ఎప్పటివలే ఈ సంవత్సరం కూడా ఆంధ్రమహాసభ ఆవరణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామీ ఆలయమునందు సాయంత్రం దీపాలంకరణసేవ, మహిళాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ముందుగా సాయత్రం 4 గంటలకు శ్రీమతి ఎన్. ఈ. సీతాదేవి గారి ఆధ్వర్యంలో మహిళలందరూ భక్తిగీతాలు ఆలపిస్తారు. సీతాదేవి గారితో కలిసి పాటలు పాడదలచిన వారందరూ వారి దగ్గర శిక్షణ కోసం 2.11.2011 లోపు సంప్రదించగలరు. వారి ఫోన్ నం. 09324430579. అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి, పూజలో పాల్గొని, ప్రసాదాలు స్వీకరించ వలసినదిగా అధ్యక్షురాలు పీ. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత కోరుతున్నారు.

## తేది 11-12-2011, ఆదివారం, “వివాహ వేదిక”



ఆంధ్రమహాసభ మహిళాశాఖ వారి ఆధ్వర్యంలో తేది 11.12.2011 ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు వధూవరుల పరిచయవేదిక ‘వివాహ వేదిక’ నిర్వహించబడును. పెండ్లీడు వచ్చిన పిల్లలు వారి తల్లిదండ్రులతొ పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవలసిందిగా అధ్యక్షురాలు పీ. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత కోరుచున్నారు.

# మహాసభలో జరగబోయే కార్యక్రమాలు

## తేది 15-12-2011, గురువారం, "అష్టలక్ష్మి పూజలు"



ఆంధ్రమహాసభ మహిళాశాఖ వారి ఆధ్వర్యంలో తేది 15.12.2011 మార్గశిర గురువారం ఉదయం 9.00 గంటలకు "అష్టలక్ష్మి పూజలు" శ్రీమతి వి. సుజాతామూర్తి గారి నేతృత్వంలో జరుపబడను . పూజలో స్త్రీలందరూ పాల్గొనవచ్చు. వారి స్వహస్తాలతో పూజలు చేయవచ్చు కావున ఈ అపూర్వమైన అవకాశాన్ని వినియోగించుకొని మహిళలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మీదేవి కటాక్షాన్ని, ఆశీర్వాదాన్ని పొంది, మహా ప్రసాదాన్ని స్వీకరించి వెళ్లవలసినదిగా అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత కోరుతున్నారు.

## తేది 05-01-2012, గురువారం, "స్వాగతం - 2012"

ఆంధ్రమహాసభ మహిళాశాఖ వారి ఆధ్వర్యంలో తేది 05.01.2012 గురువారం మధ్యాహ్నం 3.00 గ॥ నుండి 6.30 గంటలవరకు "స్వాగతం - 2012" (Well-Come 2012) కార్యక్రమం నిర్వహించబడును. ఈ సందర్భంగా ఎన్నో ఆటలు, పాటలు, క్విజ్‌లు మొదలగునవి నిర్వహించబడును. కావున మహిళలందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నాము.

## తేది 21-01-2012, శనివారం, "సంక్రాంతి సంబరాలు"



ఆంధ్రమహాసభ మహిళాశాఖ వారి ఆధ్వర్యంలో తేది 21.01.2012 శనివారం మధ్యాహ్నం 2.30 గంటలనుండి "సంక్రాంతి సంబరాలు" కార్యక్రమం నిర్వహించబడును. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, ఆటలు, పాటలు మొదలగునవి ఉంటాయి కాబట్టి అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా మహిళాశాఖ వారు కోరుచున్నారు

## విద్యార్థులకు శుభవార్త




పదవ, వన్నెండవ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆంధ్రమహాసభ తరపున స్కాలర్‌షిప్ అందించాలని తీర్మానించాము. ముంబై కాస్మోపాలిటన్ నగరంగా అభివృద్ధి చెందినప్పటికి ముంబై నిర్మాతలైన తెలుగువారిలో ఎక్కువ శాతం మంది ఇంకా కార్మికులుగా కటిక పేదరికంలో మగ్గిపోతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో వారి పిల్లలు కూడా జీవితంలో ఎదగాలంటే విద్యార్హతలు తప్పనిసరిగా మారాయి. పేదరికంలో ఉంటూ కూడా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అర్థికంగా ఆదుకోవాలన్న సదుద్దేశంతో **'స్కాలర్‌షిప్'** ఇవ్వాలని నిర్ణయించాము. అందుకు కావాల్సిన నియమనిబంధనలతో కూడిన ఫారం ఆంధ్రమహాసభ కార్యాలయంలో లభించగలదు. దాన్ని తీసుకొని అర్హతలు, ఆర్థికంగా అవసరం ఉన్న విద్యార్థులు ఆ ఫారం నింపి ఇవ్వగలరని మనవి. అర్హులైన విద్యార్థులకు రిపబ్లిక్ డే **జనవరి 26, 2012** నాడు సభాముఖంగా స్కాలర్‌షిప్‌లు అందించబడును. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని మనవి



**Felicitation to Meritorious Students on 26th January, 2012**

***Students secured 70% and above in H.S.C. and 75% above in S.S.C. are requested to submit a copy of their mark sheet on or before 31.12.2011***

***Scholarships for Needy Students***

The Bombay Andhra Mahasabha & Gymkhana is here by announcing scholarships for S.S.C., H.S.C. students for the year 2010 & 2011.

**For more details contact BAMS Office Staff & Committee Members.**

# మహిళాశాఖ నిర్వహించిన కార్యక్రమాల దర్పణం

## తేది 15-03-2011, మహిళాశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు - 2011-12





ఆంధ్రమహాసభ మహిళాశాఖవారి ఆధ్వర్యంలో 2011-2012 కొరకు నూతన కార్యవర్గ ఎన్నికలు 15.03.2011న జరిగినవి. మహిళాశాఖ అధ్యక్షురాలిగా శ్రీమతి పొన్నూరి భారతలక్ష్మి, కార్యదర్శిగా శ్రీమతి సోమల్ లత ఎన్నికైనారు. అలాగే ఉపాధ్యక్షురాలిగా టి. కరుణశ్రీ, సంయుక్త కార్యదర్శిగా – టి. అపరాజిత, కమిటి సభ్యులుగా, భోగ జ్యోతి, పి. దమయంతీదేవి, నడిమెట్ల భారతి, యతం లతా సుహస్, పిల్లమరపు పద్మ, సంగెవేని విజయ, కోఆప్టెడ్ సభ్యులుగా – ఈ. విజయలక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులుగా – టి. కమలకుమారి, జయలక్ష్మి శర్మ మరియు గౌరవ సలహాదారులుగా సుసర్ల వాణీరావు గారు ఎన్నికైనారు.

## తేది 25-03-2011, శుక్రవారం “మహిళా దినోత్సవ వేడుకలు








ఆంధ్రమహాసభ మహిళాశాఖవారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం మొట్టమొదటి కార్యక్రమం ‘అంతర్జాతీయ మహిళా దినోత్సవం” 25.03.2011 శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత, రచన, ఆధ్యాత్మిక రంగాల్లో ప్రముఖులైన ఎస్.సి. సీతాదేవి, తురగా జయశ్యామల, జి. విజయలక్ష్మి, పి. సుజాతా మూర్తి గార్లను శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. తరువాత క్వీజ్ పోటీలు, ఆటల, పోటీలతో అందరూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికి చక్కని విందు భోజనం, చిరుకానుకలు అందించారు. అందరికి అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత అభినందనలు తెలిపారు. పాల్గొన్న మహిళలందరు కార్యక్రమం బాగుందని సంతోషం వ్యక్తం చేశారు.



## తేది 30-04-2011, శనివారం, 'త్యాగరాజ గాన నీరాజనం'




ఆంధ్రమహాసభ మహిళాశాఖవారి ఆధ్వర్యంలో త్యాగరాజ గాన నీరాజనం 30.04.2011 శనివారం నాడు ఘనంగా జరిగినది. నగరానికి చెందిన పలువురు శాస్త్రీయ సంగీత కళాకారులు, వాగ్గేయ కారుడైన త్యాగరాజ కృతులను తమగాన మాధుర్యంలో, సుమధురంగా ఆలపించి ఆహూతులను అలరించారు. ముందుగా గణపతి ప్రార్థనలు ప్రారంభించి, పంచరత్నాలను, మరికొన్ని కీర్త నలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి. ఎన్.సి. సీతాదేవి, పద్మావతీ త్యాగరాజు, ప్రమీలా, త్రిపుర సుందరి, వి. భారతలక్ష్మి ఇంకా 20 మంది గాయనీ గాయకులు పాల్గొన్నారు. కీర్తనలు ఆలపించిన వారందరికీ మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత కానుకలు అందించి అభినందనలు తెలిపారు.

## తేది 14-05-2011, మదర్స్ డే సందర్భంగా అనాధ ఆశ్రమానికి విరాళం

ఆంధ్రమహాసభ మహిళాశాఖవారి ఆధ్వర్యంలో తేది 14.05.2011 నాడు మదర్స్‌డే సందర్భంగా మాటుంగాలోని శ్రద్ధానంద మహిళా ఆశ్రమంను సందర్శించారు. ఈ ఆశ్రమాన్ని ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో, క్రమశిక్షణగా నడుపుతున్నారు. ఇందులో 18 ఏళ్ళలోపు అనాధ బాలికలకు ఆశ్రయం కలిపిస్తున్నారు. ఎంతో క్రమశిక్షణగా, పరిశుభ్రంగా ఈ ఆశ్రమం నడుస్తున్నది. మహిళాశాఖవారు ఈ ఆశ్రమానికి తినుబండారాలు, బియ్యం, గోధుమలు, పప్పు దినుసులు మరియు రూ॥ 2100/- విరాళం అందించారు. ఈ ఆశ్రమ సందర్శనకు అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, సంయుక్త కార్యదర్శి టి. అపరాజిత మొదలగు వారు నిర్వాహకులను అభినందించారు.

## తేది 26-08-2011, శుక్రవారం "వరలక్ష్మి వ్రతం"

ఆంధ్రమహాసభ మహిళాశాఖవారి ఆధ్వర్యంలో తేది 26.08.2011 నాడు "వరలక్ష్మి వ్రతం" నిర్వహించారు. పండితులు ప్రవీణ్ శాస్త్రి గారి నిర్వాహణలో ఎంతో వైభవంగా జరిగింది. వేదికను చక్కగ అలంకరించి, శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించారు. శ్రీమతి లీలా విఠల్ గారు, వారి బృందం ఆలపించిన 'వీణా వాయిద్య కచేరి' ప్రేక్షకులను ఆకట్టుకు న్నది.తదువరి హాజరైన మహిళలందరికి వారందరికి పసుపు కుంకుమలు పంచి పెట్టారు. అందరూ, షడ్రషోపేతమైన విందు భోజనాలు చేసి కార్యక్రమం ఎంతో బాగుందని మెచ్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లతతో పాటు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నా సంభ్యులందరికి అభినందనలు తెలిపారు.




## తేది 15-09-2011, గురువారం, "ఆరోగ్యం - ఆనందం"



ఆంధ్రమహాసభ మహిళాశాఖవారి ఆధ్వర్యంలో తేది 15.09.2011 గురువారం 'ఆరోగ్యం – ఆనందం' అనే కార్యక్రమం ఘనంగా జరిగినది. డాక్టర్ ప్రతిభగారు ఆరోగ్యానికి సంబందించిన ఎన్నో విషయాలు మరియు మహిళలకు ఉపయోగపడే ఎన్నో ఆరోగ్య – ఆహార విషయాలు ప్రసంగించి చర్చా గోష్ఠి నిర్వహించారు. తదనంతరం యోగా టీచర్ శ్రీమతి డింపల్ సహానీ ఎన్నో యోగాసనాలు చేసి చూపించి మహిళలకు యోగా యొక్క ప్రాముఖ్యతను, ప్రాణాయామం వలన కలిగే ఉపయోగాలను ఎంతో చక్కగా వివరించారు. మహిళలందరు ఎన్నో సందేహాలకు సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని మెచ్చుకున్నారు. అనంతరం డా॥ ప్రతిభ గారిని, యోగా టీచర్ శ్రీమతి డింపల్ సహానీ గారిని అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్ లత శాలువా, పుష్పగుచ్ఛం, కానుకలతో సత్కరించారు. చివరిగా అందరూ 'హౌసి' గేమ్ ఆడి ఆనందించారు. అందరికీ కాఫీ, ఫలహారాలు అందించి 'హౌసి'లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

## తేది 15-09-2011, గురువారం, "ఆరోగ్యం - ఆనందం"



ఆంధ్రమహాసభ మహిళాశాఖవారి ఆధ్వర్యంలో తేది 03.10.2011 సోమవారం 'దసరా సరదాలు' అనే కార్యక్రమం ఘనంగా జరిగినది. ముందుగా కార్యవర్గ సభ్యులు అందరూ కార్యక్రమానికి వచ్చిన అందరిని సాదరంగా ఆహ్వానించారు. శ్రీమతి లక్ష్మిమూర్తి గారు వారి బృందం దేవీ భక్తీగీతాలను అలపించి అందరినీ ఆనంద పరిచారు. శ్రీమతి ప్రభారావుగారు ఎంతో చక్కగా, అందంగా తీర్చి దిద్దిన 'బొమ్మల కొలువు' ను అందరూ తిలకించి ముగ్ధులయ్యారు. తదనంతరం 'సత్య' గారు చిన్నపిల్లలతో "అయిగిరి నందిని" అన్న గీతానికి నృత్యం చేయించారు. అందులో అధ్భుతంగా నటించిన ప్రశంశ, అరుషి, హితాంషి, భక్తి, పరి, సుహాని అయిషాలు ప్రశంసలందుకొన్నారు. పిదప శ్రీమతి గురు రాధా మోహన్ గారి నృత్యదర్శకత్వంలో 'భక్త రామదాసు' చిత్రంలోని 'హైలెస్సా' పాటకు మహిళలు పి. భారతలక్ష్మి, దేవీరావు, టి. కరుణశ్రీ, పి.పద్మ, ఎన్. బారతి, ఎ.సుజాత, రాధ, అనూరాధ, రూప ఎంతో చక్కగా నృత్యం చేశారు. అఖరుగా నవరాత్రి సందర్భంగా మహిళలు బి. జ్యోతి, బి. లలిత, టి. అపరాజిత, ఎస్. విజయ, వై.లత, ఎస్ లత, ఎ.సుజాత, టి. కరుణశ్రీ, దేవీరావు, పి.పద్మ, పి.భారతలక్ష్మి, ఎన్. బారతి, ఎంతో చక్కగా కోలాటాలు, బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ప్రముఖ మహిళ శ్రీమతి మేక రాజ్యలక్ష్మి గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి శాలువా, పుష్పగుచ్ఛం, కానుకలతో సత్కరించారు. గురు రాధామోహన్, సత్య, ప్రభరావు, లక్ష్మి మూర్తి గార్లను శాలువా, పుష్పగుచ్ఛం కానుకలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. వచ్చిన మహిళలందరికీ శ్రీమతి బొడ్డుపల్లి కమలాదేవి గారి పేరుమీద పసుపు కుంకుమలు, చిరుగానుకలు పంచి ఫలహారాలు అందించారు. ఎంతో సరదాగా గడిచిన ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత మరియు కార్యవర్గ సభ్యులందరూ కృతజ్ఞతలు, దసరా శుభాకాంక్షలు తెలిపారు.





# ఆంధ్రమహాసభ

## నూతన కార్య నిర్వాహక మండలి ఎన్నికలు 2011 - 12

గత కొద్ది నెలలుగా ఆంధ్రమహాసభలో నెలకొన్న సంక్షోభాన్ని తొలిగించేందుకు 'మహాసభ' నూతన కార్యనిర్వాహక మండలి సభ్యుల ఎన్నికల కొరకు 17.09.2011న ప్రకటన వెలువడిన విషయం మహాసభ సభ్యులకు తెలిసిన విషయమే. శ్రీ బండి నారాయణ రెడ్డిని ప్రధాన ఎన్నికల అధికారిగా ఎన్నికల నిర్వహణ బాధ్యతల్ని అప్పగించి 09.10.2011 (ఆదివారం) ఎన్నికలు నిర్వహించ వలసిందిగా దర్మకర్తల మండలి (BOT) ఆదేశాలు జారీచేసింది. 'సభ'లో ఎన్నికల కోలాహలం మొదలైంది. నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికలలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో సహా మొత్తం 18 మందిని ఎన్నుకోవలసి యుండగా 39 మంది బరిలో నిలిచారు. వీరిలో అధ్యక్ష పదవికి ఇద్దరు, ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు, కార్యనిర్వాహక మండలి సభ్యులుగా 35 మంది పోటీలో నిలిచారు.

ముందుగా ప్రకటించిన విధంగా 'మహాసభ' ఆడిటోరియంలో అక్టోబరు 9, 2011 (ఆదివారం) ఉదయం 10 గంటలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీ యల్.వి.రావు అధ్యక్షతన మొదలైన అత్యవసర సర్వసభ్య సమావేశంలో మూడున్నర గంటలపాటు కొన్ని కీలకాంశాలపై చర్చ జరిగింది. వాటిలో ప్రధానంగా ఏడాది తిరగక ముందే ఈ ఎన్నికలు ప్రకటనకు దారి తీసిన ప్రధాన అంశాలపై చాలాసేపు చర్చ జరిగింది. మధ్యాహ్నం భోజనానంతరం 2 గంటలకు కార్యనిర్వాహక సమితి ఎన్నికలలో అధిఖ సంఖ్యలో సభ్యులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. రెండు ప్రధాన ప్యానెల్స్ మధ్య ఉత్కంఠతతో జరిగిన ఈ పోలింగ్‌లో 742 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. సాయంత్రం 5.30 కు పోలింగ్ ముగియగా ఓట్ల లెక్కింపు సాయంత్రం 7.30 గంటలకు మొదలై సాయంత్రం 9.30 గంటల వరకు కొనసాగింది. పోలైన ఓట్ల లెక్కింపు ఫలితాల వివరాలు ఎప్పటికప్పుడు ఓపెన్ ఆడిటోరియం స్టేజి స్క్రీన్‌పై అరగంటకొకసారి ప్రకటించారు. ఉత్కంఠంతో ఆఖరి ఫలితాల కోసం భారీ సంఖ్యలో ఎదురు చూస్తున్న సభ్యులకు రాత్రి 9.30 గంటలకు ధర్మకర్తల మండలి సమక్షంలో గెలుపొందిన అభ్యర్థుల పేర్లను ప్రధాన ఎన్నికల అధికారి బండి నారాయణ రెడ్డి గారు ప్రకటించారు. వీరిలో ప్రధానంగా అధ్యక్ష పదవికై అభ్యర్థిగా పోటీ చేసిన పోతు రాజారాం అత్యదిక ఓట్ల (416)తో గెలుపొందారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన వారిలో కె.బాబురావు 378 ఓట్లతో గెలుపొందగా కార్యవర్గ సభ్యులుగా అత్యదిక ఓట్లతో (387) విజయం సాధించిన వారిలో గట్టు నర్సయ్య, ఎక్కల్‌దేవి కైలాస్ నమోదయ్యారు.

ఇక గెలుపొందిన అభ్యర్థుల్లో తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి కార్యవర్గ సభ్యులుగా విజయం సాధించిన వారిలో ఎక్కల్‌దేవి కైలాస్, అల్లె సత్యనారాయణ, జి. గంగారాజం, శ్రీమతి రాధా మోహన్ లుండడం మరో విశేషం. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మహాసభ ప్రాంగణంలో యుండిన వందలాది సభ్యులకు ఎన్నిక కాబడ్డ కార్యవర్గ సభ్యులు ధన్యావాదాలు తెలిపారు. ఉత్సవ వాతావరణం నెలకొన్న ఆ సందర్భంలో అధ్యక్షులుగా ఎన్నికైన పోతు రాజారాం గారు సభ్యులందరికి ధన్యవాదాలు తెల్పుతూ సభ పురోగతికి అందరం కలసి కట్టుగా కృషి చేద్దామని ఆహ్వానించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కె. బాబురావు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేసిన ధర్మకర్తల మండలికి, ఎన్నికల ప్రధానాధికారిగా వ్వవహరించిన బండి నారాయణ రెడ్డి, వారి బృందానికి ధన్యవాదాలు తెల్పుతూ గెలుపొందిన అభ్యర్థులందరికి శుభాశిస్సులు తెలియ జేశారు.

### గురువును మించిన శిష్యుడు

"మరాఠీ సాహిత్యంలో మొట్టమొదటి జ్ఞానపీఠ పురస్కారం వి.సి. ఖాండేకర్ రచించిన నవల 'యయాతి'కి లభించింది. రెండవసారి ఆ పురస్కారం అతని శిష్యుడు కవి కుసుమాగ్రజ్‌కు లభించింది. వాళ్ళిద్దరూ గురు శిష్యులే. వి.సి. ఖాండేకర్ పూర్తిపేరు విష్ణు సఖారామ్ ఖాండేకర్." కుసుమాగ్రజ్" గా ప్రసిద్ధి గాంచిన అతని శిష్యుడి పూర్తి పేరు విష్ణు వామన్ శిర్వాడ్కర్. మహారాష్ట్రలో కవులకు, గొప్ప వ్యక్తులకు ఒక వ్యవహార నామం యుండడం ఒక సాంప్రదాయం. మహారాష్ట్రీయులు మాత్రం ఖాండేకర్‌ను 'భావుసాహెబ్' (పెద్దన్న) అని సంబోదిస్తూ పోగా అతని శిష్యుడు కుసుమాగ్రజ్‌ను మాత్రం 'తాత్యా సాహెబ్' (పూర్వపూజ్యుడు)గా సంభోదిస్తూ శిష్యుడికే పెద్దపీట వేశారు

# ELECTION RESULTS FOR THE MANAGING COMMITTEE - 2011-2012

## ఎన్నికల ఫలితాలు – విజేతలైన అభ్యర్థులు.

### PRESIDENT

| S.NO. | CANDIDATE NAME | VOTES POLLED |
|---|---|---|
| 1 | POTHU RAJARAM | 416 |
| | | |

### GENERAL SECRETARY

| S.NO. | CANDIDATE NAME | VOTES POLLED |
|---|---|---|
| 1 | K. BABU RAO | 378 |
| | | |

### MANAGING COMMITTEE MEMBERS

| S.NO. | CANDIDATE NAME | VOTES POLLED |
|---|---|---|
| 1 | EKKALDEVI KAILASH R | 387 |
| 2 | GATTU NARSAYYA | 387 |
| 3 | MANTHENA RAMESH JAGANNATH | 379 |
| 4 | RAPELLI PARAMESHWAR | 352 |
| 5 | VASALA SHRIHARI (VAMSHI) | 346 |
| 6 | BADUGU VISHWANATH | 344 |
| 7 | NADIMETLA YELLAPPA | 341 |
| 8 | ALLE SATYANARAYANA | 334 |
| 9 | GAJAM SUDARSHAN | 324 |
| 10 | TALLA NARESH | 322 |
| 11 | G. GANGARAJAM | 316 |
| 12 | VEMULA MANOHAR BHOOMAIAH | 315 |
| 13 | DYAVARISHETTY GANGADHAR | 308 |
| 14 | GUNTUKA PARUSHARAM RAJALINGAM | 307 |
| 15 | MEKALA RADHA MOHAN | 297 |
| 16 | KUPPILI BHASKARA REDDY | 294 |

# 'యజ్ఞం'లా సాగిన

రచన - కొంకల థామస్‌రెడ్డి

# సో'మంచి' సేవలు


కీ॥శే॥ సోమంచి యజ్ఞన్న శాస్త్రి

దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబాయిలో మన తెలుగు వారికంటూ ఓ ప్రత్యేక గుర్తింపు కోసం ఒక మాతృసంస్థ వుండాలని, తెలుగువారి విద్యాభివృద్ధికై ఓ ఉన్నత పాఠశాల ఉండాలని, తెలుగు కళలు ముంబయిలో వెలసిల్లాలని, తెలుగు సాహిత్యం శాఖోపశాఖలుగా వెల్లివిరియాలనీ, సమాజ సేవకు తెలుగు వనితలు హారతులు పట్టాలని, ముంబయిలోనే గాక యావత్ భారత దేశంలో దక్షిణ భారత నాటక రంగం వ్రేళ్ళూనాలని, అరశతాబ్దం పాటు అహోరాత్రులు తపించి, శ్రమించి కృతార్థుడై తెలుగు వారి సేవకే తన జీవితాన్ని ధారపోసిన అలుపెరుగని యోధుడు, కళామ తల్లి ముద్దు బిడ్డడు, ఆంధ్ర మహాసభ అండ్ జింఖాన ఆవిర్భవానికి ఆద్యుడై నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన **కీ॥శే॥ సోమంచి యజ్ఞన్న శాస్త్రి** గారి 98వ జన్మదిన సందర్భంగా వారి జీవితాన్ని వివిద కోణాల్నుంచి విశ్లేషిస్తూ ధారావాహికంగా ఈ సంచికనుండి ప్రారంభిస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం

చరితార్థుడైన ఆ మహనీయుని జీవిత విశేషాల్ని విశ్లేషించి విశదీకరించిన వారిలో సమీపం నుండి ఆయన జీవిత పుస్తకాన్ని చదివిన అత్మీయులెందరో వున్నారు. వారికి తెలిసిన ఇంకా అమూల్యమైన విషయాలు, అనుభవాలు వుంటే 'దర్పణం' సంపాదకు నికి తెలియజేస్తూ, ఈ వ్యాసంపై మీ స్పందనలు కూడా తెలియజేయగలరని మనవి

**'యజ్ఞం'** అనగానే ఓ మహత్తర కార్యారంభానికి శుభసూచకమని మనమదిలో మెదలుతోంది, అలా జీవతంలో ప్రతిరోజును, ప్రతి గడియను 'యజ్ఞం' లా గడిపి ముంబాయి లోనే గాక, ఆంధ్రరాష్ట్రంలో మరియు యావత్ భారత దేశ చరిత్రలోనే 'మంచి' మేధావి అనిపించుకొని, పేరుతోపాటు జీవితం సార్థకం చేసుకొన్న బహుముఖ ప్రజ్ఞాశాలి కీ॥శే॥ శ్రీసోమంచి యజ్ఞన్న శాస్త్రి గారు. నిరాడంభరంగా, నిత్యజ్యోతిలా వెల్గిన అయన జీవితం అటు పాలకులకు, విజ్ఞులకు ఉద్యోగులకు, విధ్యాధాతలకు, సంఘసేవకులకు, రచయితలకు, కళాకారులకు, ఆదర్శప్రాయం.

ఒక్కసారి ఆ మహనీయుని జీవితంలోకి తొంగిచూస్తే, అపారమైనజ్ఞానంతో, విశాలమైన దూరదృష్టితో, అందుబాటు లోనున్న వనరులతో తన సంపూర్ణ జీవితాన్ని ప్రజాసేవకు, ముఖ్యంగా ముంబయి తెలుగు ప్రజలకోసం ఎలా పరచి చూపారో మనకు విశద మౌతోంది.

## బాల్యం - విద్యాభ్యాసం

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో నవంబరు 3, 1913న సోమంచి సీతారామయ్య, మహాలక్ష్మి గార్లకు జన్మించిన మూడవ పుత్రరత్నము యజ్ఞన్న శాస్త్రి. వీరి పూర్వీకులంతా జమీందార్లు, లాయర్లు కావడంతో ఆరోజుల్లోనే వీరు హైస్కూలు, కాలేజి చదువులన్నీ నాటి మద్రాసులోని అడయారు, రాజమండ్రిలోనూ, ఆ తర్వాత వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బి.ఎ , ఎమ్.ఎ (ఎకానమిక్స్) పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే నాటకాల్లో నటించడం, దర్శకత్వం వహించడం లాంటి విషయాల్లో ముందుండేవారు శాస్త్రిగారు. ఎమ్.ఎ పూర్తిచేసిన తర్వాత 'లా' చదివి, 1940లో ఆలిండియా రేడియో (ఢిల్లీ)లో ఉద్యోగం రాగా వార్తా ప్రసార విభాగంలో సేవలు అందించారు. పిదప గుంటూరుకు చెందిన సరస్వతమ్మను వివాహమాడారు. వారికి సంతానం ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు.

# URGENTLY REQUIRED

**For the following posts at The Bombay Andhra Mahasabha & Gymkhana**

**1. Manager (Post 1)**

**Age: 30 - 40 yrs, Min. Qual.: B. Com**

With Knowledge of English, Hindi, Marathi & Telugu language besides Computer proficient preferably Tally software.

Should also be very proficient in oral and written communications.

**2. Office Asst. (Post 2)**

**Age: 22 - 40 yrs, Min. Qual.: 12th**

With Knowledge of English, Hindi, Marathi & Telugu language. Knowledge of computer skill is a must.

Should also be very proficient in oral and written communications

Apply or E-mail your CV immediately mentioning the post applied for with present and expected salary & other details before **15th December 2011** to

**The General Secretary, The Bombay Andhra Mahasabha & Gymkhana, 10/C, L. Nappoo Rd, Hindu Colony, Dadar (E), Mumbai - 400 014. Phone: 2414 4377/88**
**email.: *mahasabha@gmail.com***

**కింద ఇవ్వబడిన పోస్టులకు దరఖాస్తులు వేంటనే కావలెను.**

మేనేజర్ – (01), ఆఫీస్ అసిస్టెంట్ – (02)
కనీస అర్హతలు

**మేనేజర్ – వయస్సు - 30** నుండి 40 సంవత్సరాలు **B.Com** లేదా ఏదైనా డిగ్రీ, కంప్యూటర్, ట్యాలి, వర్డ్, ఎక్సెల్, తెలుగు, ఇంగ్లీషు, హిందీ, మరాఠీ భాషపై అవగాహన కలిగి ఉండవలెను.

**ఆఫీస్ అసిస్టెంట్ - వయస్సు 22 నుండి 40** సంవత్సరాలు, 12వ తరగతి, తెలుగు, ఇంగ్లీష్, హిందీ, మరాఠీ భాష అవగాహన కలిగి ఉండవలెను.

వివరాలకు – మీ బయోడేటాతో మహాసభ అఫీస్‌లో **15 డిసెంబర్ 2011** లోపు సంప్రదించండి

**అడ్రసు –**
**ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా**

**10/సి, లఖంసీనపూ రోడ్, హిందు కాలని, దాదర్ (ఈస్ట్), ముంబయి - 400 014, ఫోన్.- 022 - 24144377 / 88**


తదనంతరం ఇండియన్ సివిల్ సర్వీసెస్ (ఐ.సి.ఎస్) పరీక్షలు రాసి పదోన్నతి పొందాలని ఫీజుకట్టి పరీక్షలు రాస్తూ నాలుగు పరీక్షలు రాసిన తర్వాత ఆయనకు గుర్తొంచ్చింది అది పాసైన తర్వాత కూడా తాను బ్రిటీష్ వారి క్రింద ఉద్యోగం చేయాలని. అది గ్రహించి మిగతా పరీక్షలు కూడా రాయడం మానుకొన్నారాయన. ఇదిలా యుండగా 1942లో 'క్విట్ ఇండియా' ఉద్యమం ఊపందుకోవడంతో ఉద్యోగం వదలి ఆ ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్ళారు.

## ఉద్యోగం - సేవలు

పిదప 1944లో ముంబయికి వచ్చి 1948లో ముంబయి మున్సిపల్ కార్పోరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉద్యోగంలో చేరారు. అవి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజులు కావడంతో పాకిస్తాన్ ప్రాంతం నుండి లక్షలాది శరణార్థుల (ముఖ్యంగా సింధీ ప్రజలు) మహా నగరాలవైపు చొచ్చుకొని పోవడంతో ముంబయి మీద వారి భారమధికంగా పడింది. ఈ సంధర్భంలో దాదర్, దాని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కొంచెం ఖాళీస్థలం కనిపించినా అక్కడ ఈ శరణార్థులు టెంట్లు వేసుకొని నివసించడం మొదలెట్టారు. అంతవరకు దాదర్ స్టేషన్ మొదలు మాటుంగా రుయా కాలేజీ దాకా ఉన్న ప్రాంతం అ రోజుల్లో కేంద్ర రక్షణ శాఖ (డిపెన్స్ మినిస్ట్రీ) ఆదీనంలో ఉండినది. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత ఆ ప్రాంతం ముంబయి మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోకి రావడంతో సామాన్య జనవాసానికి అనుకూలంగా మారింది. ఆసమయంలో ముంబయి పరిసరాల్లో శరణార్థులున్న ప్రదేశాల సర్వే చేయించి వారిని ఆ ప్రదేశాల నుండి ఖాళీ చేయించి వారికి ప్రత్యేకంగా నగర శివార్లలోనున్న ఉల్లాస్ నగర్ ప్రాంతంలో నివాస యోగ్యమైన బారక్స్ కట్టించి అక్కడ వారిని తరళించడానికి ముంబయి నగర ప్రిన్సిపల్ సెక్రెటరీగా యున్న సోమంచి యఙ్ఞన్న శాస్త్రి, నాటి ముంబయి కమీషనర్‌కు ఎంతో తోడ్పడ్డాడు. ఆరోజుల్లో శాస్త్రిగారి సేవలు ఎందరో అదికార్లను ఆశ్చర్యచకితుల్ని చేశాయి.

## ముంబయి తెలుగువారి కోసం

ఇదిలా ఉండగా శరణార్థుల పునరావాస కార్యక్రమంలో భాగంగా ఓసారి శాస్త్రి గారితో సహా నాటి ముంబయి కమీషనర్ దాదర్ ప్రాంతాన్ని సందర్శిస్తూ స్టేషన్ పక్కనే యున్న హిందూకాలనీకి వచ్చారు. హిందూ కాలనీలో లకంసీనాపూ మార్గ్‌లో ప్రస్తుతం 'ఆంధ్రమహాసభ' ఓ వైపుననున్న ఎస్.బి.ఐ. క్వార్టర్స్ ఉన్న ప్రదేశంలో కొన్ని బ్యారక్స్ ఉండేవి. ఆ స్థలాలు కార్పోరేషన్‌కు చెందినవైనా అందులో తాత్కాలికంగా సెంట్రల్ రైల్వే పోలీసులు, స్వీపర్స్ అనాధీకృతంగా యుంటూ, 'సభ'కు మరోవైపు పట్వర్ధన్ గారి ఆధ్వర్యంలో నడుపబడే కొన్ని చిన్న గదుల్లో "శిశు విహార్" పాఠశాల నడుపబడుచుండేది. ఆ రెంటికీ మధ్యలో ఖాళీ (ప్రస్తుతం ఆంధ్రమహాసభ కంపౌండ్) స్థలానికి వచ్చే సరికి దీన్ని గూడా ఇతరులెవరైనా ముమ్మందు ఆక్రమించుకొంటారేమోనని శాస్త్రి గారివైపు చూస్తూ "ఇది ఖాళీగాయుంది దీన్ని మీరే తీసేసుకోండి గదా" అని ఆ కమీషనర్ నవ్వుతూ అన్నాడు.

ఆ మాటకు "చూద్దాం!" అని ఓ మాట అనేసి ఆ తర్వాత ఆఫీసుకెళ్లి పిదప ఇల్లు చేరుకొని కమీషనర్ అన్న మాటపై అలోచించసాగాడు. తనకు ఏమాత్రం స్వార్థమున్నా ఆ అవరణాన్నంతా అణాకో, రెండణాలకో అయన స్వంతం చేసుకోనేవాడు. జమీందార్ల కుటుంభానికి చెంది, విధ్యాదికుడై యుండి సేవతత్పరత కలిగిన శాస్త్రిగారు అలోచించి దీనిని 1932లో స్థాపించ బడిన 'ఆంధ్ర మహాసభ' సంస్థకు ఇస్తే ముంబాయిలో స్థిరపడ్డ తెలుగు వారికి ఒక నీడ లభిస్తుందని అలోచించారాయన. 1932కు పూర్వము ముంబయిలో తెలుగు వారు స్థాపించుకొన్న 1). ముంబై ప్రొవిన్సియల్ ఆంధ్రమహాసభ, 2). ఆంధ్ర హెూమ్ 3). ఆంధ్ర నిలయం అను మూడు సంస్థలను ఏకీకరించి 1932లో ఒకే సంస్థగా రూపుదిద్దుకొన్నదే "ఆంధ్రమహాసభ". ముంబయి తెలుగువారి శ్రేయోభివృద్ధికై నాడు మొలకెత్తిన ఆ తెలుగు సంస్థకు పాదుచేసి నీరుపోసి పెంచాలనే కృతనిశ్చయంతో నాటి కమీషనర్ గారి అనుమతితో ప్రస్తుతమున్న 'సభ' ఆవరణాన్ని మునుపటి ది బొంబాయి ఆంధ్రమహాసభకు 'జింఖానా' జోడించి "ది బొంబాయి ఆంధ్రమహాసభ అండ్ జింఖానా" పేరుతో నాటి సంస్థ అధ్యక్షుడుగా 1948తో పదవీ బాధ్యతలు స్వీకరించి దాని ఆఫీసును ప్రస్తుతమున్న ప్రదేశానికి మార్చారు శ్రీ శాస్త్రిగారు. అస్థలానికి ఒక కేర్‌టేకర్‌ని నియమించి అతిత్వరలో అబ్దుల్ సత్తార్ చున్నావాలా అనే ఓ మునిసిపల్ కాంట్రాక్టర్ సాయంతో ప్రస్తుత 'సభ'ప్రాగంణంలో నేడు స్టేజియున్న ప్రదేశంలోనే ఓ చిన్న స్టేజి నిర్మించి దానికి ఎడమవైపు చిన్న గ్రీన్‌రూమ్‌ని, ఓ అఫీస్‌రూమ్‌ని, ఓ కేర్‌టేకర్ రూమ్‌ని నిర్మింపచేశాడు. అదితప్ప 1957 వరకు అ విశాల ప్రదేశంలో మరే నిర్మాణాలు లేవు

## మహిళా దర్పణం

### మనవి

గత మూడు నెలలుగా మహిళాదర్పణంలో వంటలు మహిళల ఆరోగ్యసూత్రాలు మహిళలపై ప్రత్యేక వ్యాసాలు ప్రచురిస్తున్నాము.

ఇహ నుండి మహిళల సృజనాత్మకతకు పదును పెట్టాలనే సదుద్దేశ్యంతో, మహిళలురాసి పంపిన వ్యాసాలు, వంట వార్పుల వేశేషాలు, మహిళా సమస్యలపై చర్చనీయాం ంశాలైన విషయాలు మొదలగు వాటినే ప్రచురించాలను కుంటున్నాము.

మహిళాదర్పణం పేరుతో మేమే ఆర్టికల్స్ రాయడం సమంజసంగా అనిపించనందున. ఆ అవకాశాన్ని మహిళలకే వదిలేస్తున్నాం. వేరే శీర్షికలకై మీరు ఏం రాసినా అభ్యంతరం లేదు కానీ, మహిళా దర్పణానికి మాత్రం మహిళలకు సంభందించిన అంశాలే రాయాలి. మహిళలే రాయాలి. షాపింగ్, కుకింగ్, ఎదిగే ఆడపిల్లలు, పెండ్లి సమస్యలు, ఆరోగ్య సమస్యలు ముగ్గులు, అల్లికలు సమకాలీన సమాజంలో మహిళల పాత్ర, కుటుంబంలో సంసారంలో మహిళా ఇబ్బందులు, పరిష్కారాలు, సూచనలు ఇలా నిత్యజీవితంలో జరిగే ఏవైనా అంశాలు రాయవచ్చు.

మీ కలానికి పదును పెట్టె ఈ అవకాశాన్ని అందుకొండి..! రేపటి గొప్ప రచయిత్రి మీలో దాగి ఉండొచ్చు ! అన్వేషించండి!!

సంపాధకుడు

## ఇంగ్లీషులో తెలుగు పద్యం!


విశ్వనాథ కవిరాజుగారు ఇంగ్లీషులో హరికథలు రాసేవారట. తెలుగు సంభాషణల్లో నడుమనొక ఇంగ్లీషు మాటవేస్తే బందరు పకోడిలో ఉల్లిపాయలాగా వుంటుందనేవారు. అక్టోబరు – 1945 నాటి 'ఆనందవాణి' పత్రికలో ఈ కవిరాజు ఉత్పలమాలలో ఇంగ్లీషు పద్యం చెప్పారు – సరదాకే...

ఉ॥ రామ ది కింగ్సు సన్ను విదులక్ష్మణ ఎండ్ విదుసీతక్రాస్టు దీ
ఫేమసు దండకాను బిగుఫీల్డును మోస్టులెబోరియస్లు, దెన్
కేము వివాధ విత్తు హిజు క్రూయలు వర్డ్సు – బివేరు ఫూల్సు నో
టైము టు లూజయాము వెరిటైర్డయి వాంట్మయి బ్రేకుఫాస్టు సూన్

Rama, the kings son with Lakshmana and with Seetha crossed the
Famous Dandaka's big fields most labariously, then
Came Vivadha with his cruel words - beware fools no
Time to loose I am very tired; I want my break - fast soon

సేకరణ – థామస్ రెడ్డి

## ఖంగుతిన్న విశ్వనాథ కవి



ఎంత ప్రతిభావంతులైనా, వాక్ వైభవం గలవారైనా ఎప్పుడో ఒకప్పుడు "అహో! హతవిధీ" అనుకొనే పరిస్థితి తప్పదు. విశ్వనాథ సత్యనారాయణగారు అధిక్షేపానికి పెట్టింది పేరు. మాట పెలుసైన కవి మరి! చాలామందిని తమ వాగ్విన్యాసంతో కట్టిపడేసే వారు. దిమ్మతిరిగేలా సమాధానం చెప్పేవారు. ఎప్పుడూ ఒక మెట్టు పైనుండి ఇతరుల్ని ఏడిపించే విశ్వనాథవారు ఒకానొక సమయంలో ఖంగుతిన్నారు.

ఒకసారి విశ్వనాథవారికీ, జాషువాగారికీ ఒకే వేదికమీద సన్మానం ఏర్పాటు చేశారు. సన్మానం అయిన తర్వాత విశ్వనాథగారు మాట్లాడుతూ "అంతా బాగానే వుందిగానీ గాడిదనీ గుఱ్ఱాన్నీ ఒకే గాట కట్టివేయడం నాకు మాత్రం నచ్చలేదు" అంటూ పుల్లవిరుపుగా మాట్లాడారట. అంటే, నావంటి వాడికి జాషువాతో కలిపి సన్మానం చెయ్యడం బాగుండలేదని కవిఅభిప్రాయం. ఆ తర్వాత జాషువా మాట్లాడుతూ "విశ్వనాథ వారంటే నాకు చాలా గౌరవం. అయన నిజం తప్ప అబద్ధం మాట్లాడరు. ఈ సన్మాన విషయంలో నేను పూర్తిగా ఆయనన్న మాటలతో ఏకీభవిస్తున్నాను. కాని, నేను మాత్రం గుఱ్ఱాన్నే" అని ముగించారట. జాషువా ఇంటిపేరు గుఱ్ఱం కావడంతో అందరూ గల్లున నవ్వారు. విశ్వనాథవారు పెదవి విరిచారు పాపం !




కోయ వేషధారికి
## కోటి ప్రశంశలు!

"అది 1943 వ సంవత్సరం, బొంబాయిలో భారత ప్రజానాట్యమండలి ప్రథమ మహాసభ జరిగింది. ఆ సందర్భం లో ఆంధ్ర ప్రజానాట్యమండలి దళంతో పాటు అన్ని రాష్ట్ర దళాలు ప్రదర్శనలిచ్చాయి. ఆ ప్రదర్శనలో ఆంధ్రదళం తెలుగు జాతీయ జానపద కళారూపాలను ప్రదర్శించి ప్రథమ బహుమతి అందుకుంది. ఆంధ్రదళం ప్రదర్శనల్ని తిలకించిన పృథ్వీరాజ్ కపూర్, కె. ఎ. అబ్బాస్, హరీంద్రనాద్ ఛటోపాధ్యాయ, బలరాజ్ సహానీ, రవిశంకర్, ఎస్.ఎ.డాంగే, పి.సి. జోషి తదితర ప్రసిద్ధ కళావేత్తలనూ, రాజకీయ నాయకులను తన కోయవేష ప్రతిభతో ఆశ్చర్యచకితుల్ని చేశాడొక యువకుడు. అయనే కోగంటి గోపాల కృష్ణయ్యగారు. ఆయన ముచ్చటైన కోయవేషంతో కోయభాషతో నాటి రాజకీయాలు చెప్పి దేశభక్తిని పురికొల్పాడు. ఆ భాషలో, ఆ యాసలో యుద్ధ భీభత్సాన్ని కళ్లముందుంచాడు. నాడు ఆయన చూపిన ప్రతభకు ముగ్ధులైన ప్రముఖులందరూ ఎంతగానో ప్రశంసించారు. టైమ్స్ ఆఫ్ ఇండియా, బాంబే క్రానికల్, బ్లిట్జ్, పీపుల్స్ వార్ మొదలైన పత్రికలు ఆయన చిత్రాలను ప్రముఖంగా వేశాయి.

ప్రజానాట్యమండలి నిర్మాతల్లో ప్రముఖుడు జానపద కళాస్రష్ట, కవీ, ప్రయోక్త, నటుడు, గాయకుడు అయన కోగంటి గోపాలకృష్ణయ్యగారిని అందరూ ఆప్యాయతతో 'కోగంటి' అని పిలవడం పరిపాటి. ఆయన కృష్ణజిల్లా గుడివాడ తాలూకా బొమ్ములూరులో జన్మించారు. తండ్రి అచ్యుతరామయ్య, తల్లి వెంకమ్మ.


## దర్పణం లో ప్రకటన రేట్లు

| | | | |
|---|---|---|---|
| బ్యాక్ కవర్ (ఫుల్ పేజి కలర్) | రూ॥ 3,000/- | బ్యాక్ కవర్ (ఇన్ సైడ్ కలర్) | రూ॥ 2,000/- |
| ఇన్‌సైడ్ కవర్ పేజి కలర్ | రూ॥ 2,000/- | బ్లాక్ & వైట్ ఫుల్ పేజి | రూ॥ 1,000/- |
| బ్లాక్ & వైట్ హాఫ్ పేజి | రూ॥ 600/- | బ్లాక్ & వైట్ పావు పేజి | రూ॥ 350/- |

- ప్రకటన సంబంధిత వివరాలు మాకు ప్రతి నెల 20వ తేది లోపు చేరాలి.
- చెక్కులు / డ్రాఫ్టులు :The Bombay Andhra Mahasabha & Gymkhana; పేరుమీద తీయాలి.
- సభ్యుల ప్రకటనలకు 10% (Discount) రిబేటు ఇవ్వబడును

మూడు నెలలకై, ఆరునెలలకై, సంవత్సరానికై ఒకే సారి ఆర్డర్ ఇచ్చు వారికి ధరలలో రాయితీలు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. ఫోన్ నం. 24144377/88.

# PG INVESTMENT SHOP

*Professional Insurance & Investment Consultant*

Gangadhar Pillamarapu
**Mobile : 90040 39150**
MDRT AGENT (USA)
Chairman Club Agent
Empowered Agent
**website :** pginvestus.com





## YOUR ONE STOP SHOP

**For all Insurance & Investment related services**

Are you looking for free Insurance & Investment quotes or information on following products ?

**PG INVESTMENT** is your one stop destination.

Visit us for ***Reliable*** and ***Trust*** worthy services.

### *Flash News !*

Just pay ₹ **1268/-** p.a.
Insure
Accidental Risk cover
**₹ 10 Lakhs**
(Death, Permanent Disability, Partial Disability & salary benefit upto Rs. 3 Lakhs)

### *Flash News !!*

If you are looking for **Renewal** of your
**CAR / MOTOR CYCLE Insurance**
**Just Dial Us**

### *Flash News !!!*

Earn **Higher** interest upto **12%** p.a. in company FDs

- Unitech Ltd
- Jai Prakash Associate
- Ansal Property & Infra
- Birla Power
- Surya Roshini Ltd. etc.,

**CASHLESS - MEDICLAIM**
From
**New India Assurance Co. Ltd.**
(Govt. Undertaking)
**RELIABLE AND TRUST**
**Ask how ?**

Invest in Mutual Funds *through* **SIP**
(Return on SIP for 1 year)

| | |
|---|---|
| ICICI Pru. Discovery | 42% |
| HDFC Growth | 35% |
| Reliance Tax Saver | 36% |
| HDFC Top 200 Fund. | 35% |

**PG INVESTMENT IS**
"LIC's Renewal Collection Point"
No 'Q' - Spot Receipt
(10am to 6pm)

For the following services we are here from 6pm to 9pm
**Ask for your**
Policy Status, Loan, Surrender, Address Change etc.

NEW PASSPORT

TAX RETURNS

**90040 39150**

# చరిత్రలో ఈ మాసం ప్రత్యేకతలు

## నవంబరు

| తేదీ | సందర్భం | కాలం |
|---|---|---|
| 1. | ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ | 1956 లో |
| 4. | యునెస్కో సంస్థ స్థాపన | 1946 లో |
| 5. | దాశరథి కృష్ణమాచార్యులు (కవి) వర్ధంతి | 1925 - 1987 |
| 7. | సర్. సి.వి. రామన్ జయంతి | 1880 - 1970 |
| 7 | ఆచార్య యన్.జి.రంగా జయంతి | 1900 - 1995 |
| 8 | ద్వారం వెంకటస్వామి నాయుడు జయంతి | 1893 - 1964 |
| 9 | మహమ్మద్ ఇక్బాల్ జయంతి | 1877 - 1938 |
| 9 | దువ్వూరి రామి రెడ్డి (కవి) జయంతి | 1895 - 1947 |
| 11 | సి.పి. బ్రౌన్ జన్మదినం | 1798 - 1884 |
| 13 | కాళోజీ నారాయణ రావు (కవి) వర్ధంతి | 1914 - 2002 |
| 13 | పి. సుశీల (గాయని) పుట్టినరోజు | 1935 |
| 14 | పండిత నెహ్రూ జయంతి | 1889 - 1964 |
| 14 | గ్రంథాలయాల వారోత్సవాలు ప్రారంభం | 1968 నుండి |
| 15 | దేవులపల్లి కృష్ణశాస్త్రి (కవి) జన్మదినం | 1897 - 1980 |
| 18 | ఆనంత సోమసుందర్ (కవి) జన్మదినం | 1924 |
| 19 | శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదినం | 1917 - 1984 |
| 23 | పుట్టపర్తి సాయి బాబా జన్మదినం | 1926 - 2011 |
| 24 | పట్టాభి సీతారామయ్య జన్మదినం | 1880 - 1959 |
| 25 | ద్వారం వేంకటస్వామి నాయుడు వర్ధంతి | 1893 - 1964 |
| 28 | జ్యోతిరావు పులే వర్ధంతి | 1927 - 1890 |
| 30 | ధర్మవరం రామకృష్ణమాచార్యుల వర్ధంతి | 1853 - 1912 |

## డిశంబరు

| తేదీ | సందర్భం | కాలం |
|---|---|---|
| 1. | నార్ల వెంకటేశ్వరరావు జయంతి | 1908 - 1985 |
| 1 | ఎయిడ్స్ నిర్మూలన దినం | 1988 నుండి |
| 2 | తెలుగు విశ్వవిద్యాలయం ఆవిర్భావం | 1985 లో |
| 3 | డా॥ రాజేంద్ర ప్రసాద్ జయంతి | 1884 - 1963 |
| 4 | ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి | 1922 - 1974 |
| 4 | ఉన్నవ లక్ష్మీ నారాయణ జయంతి | 1873 - 1958 |
| 6 | డా॥ అంబేద్కర్ మహాపరినిర్వాణము | 1891 - 1956 |
| 9 | చక్రవర్తుల రాజగోపాలాచారి జయంతి | 1878 - 1972 |
| 10 | జ్ఞానపీఠ అవార్డు ప్రదానోత్సవం | 1965 నుండి |
| 10 | కట్టమంచి రామలింగారెడ్డి (కవి) జయంతి | 1880 - 1951 |
| 11 | కవి చక్రవర్తి సుబ్రమణ్య భారతి జన్మదినం | 1882 - 1921 |
| 15 | పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన దినం | 1901 - 1952 |
| 15 | చిత్రకారుడు 'బాపు' జన్మదినం | 1933 |
| 16 | బెథోవెన్ (సంగీతం) జయంతి | 1770 - 1827 |
| 16 | సాలార్ జంగ్ మ్యూజియం ప్రారంభం | 1951 లో |
| 19 | గోవా విముక్తి పొందిన దినం | 1961 లో |
| 22 | శ్రీనివాస రామానుజన్ జయంతి | 1887 - 1920 |
| 23 | ప్రపంచ కర్షకుల దినోత్సవం | |
| 25 | అటల్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదినం | 1924 |
| 26 | సునామీ మృతుల సంతాప దినం | 2004 లో |
| 28 | జాతీయ కాంగ్రెస్ అవిర్భావం | 1885 లో |

## డియర్ మెంబర్స్



**"దర్పణం" పట్ల మీ అభిమానాన్ని, కవితలు, కథల పట్ల మీ అభిప్రాయాలను మాకు తరచుగా ఉత్తరాలు, లేదా ఎస్ఎమ్ఎస్ ద్వార తెలియజేస్తూ మీ ఉత్తమాభిరుచిని వ్యక్తం చేస్తున్న విధానం మా కెంతో ఆనందం కలిగిస్తోంది. మీ అభిప్రాయాలకు ప్రతిబింబంలా "దర్పణం" తీర్చిదిద్దుతామని హామి ఇస్తున్నాము. దర్పణం' గురించి మీ అభిప్రాయాలు రాయండి.**

**మీ**
**ప్రధాన సంపాదకులు**

## సభ్యులకు మనవి


- మీ చిరునామా గానీ, ఫోన్ నెంబర్ గానీ మారితే రాసి పంపండి.
- కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న కథలు ఇంట్లాంటివి రాసి పంపండి.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్య మున్నగు రంగాల్లో ఏదేని అవార్డు రివార్డు పొందినట్లయితే మాకు తెలుపండి.... ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమని హామీ పత్రం జతచేయండి. ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. ఉత్తర ప్రత్యుత్తురాలకు, వాద వివాదాలకు తావు లేదు.
- పెండ్లిరోజులు, పుట్టిన రోజుల వివరాలు తెలుపండి.



Cell : 9322676343
9870759026

# SHREE GANESH ENTERPRISES

## REAL ESTATE CONSULTANT



**VASALA KISHAN**

### DEALING IN

Sale, Purchase, Rental &
Personal Loan

- ఆఫీసులు
- అమ్మకానికి గానీ
- బంగళాలు అద్దెకు గానీ
- కొనుగోలుకు గానీ
- ప్లాట్స్

ఇటు వాషి నుండి పన్వేల్ వరకు
అటు డోంబివలి నుండి కళ్యాణ్ వరకు
మమ్మల్ని సంప్రదించండి..!

**OFFICE :** shop No.5, Chandresh Sarovar, Lodha Heaven Nilje, Dombivali (E)
**RESI :** Plot 12/0/5, Baiganwadi, Govandi, Mumbai-43

**President** : Radha Krishna Memorial Trust
**Gen. Secretary** : Shree Geeta Vikas Mandal


With Best Complements from
SVEI
Estd. :1985
SWAMI VIVEKANANDA EDUCATIONAL INSTITUTION, REGD.,
స్వామి వివేకనందా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్, (రిజి)
ఎస్.వి. క్లాసెస్
(అత్యధిక ర్యాంకులు సాధించిన సంస్థ)
25
SILVER JUBILEE
రజతోత్సవ వేడుకల సందర్భంగా
Bapu Shastri's
Nandi Awardee singer
PRANAVI
Sri Ramadasu, Magadheera ... fame
& Idea Super singer winner.
Madhu Priya
(Aada pilla fame)
Mega Musical Night
మెగా మ్యూజికల్ నైట్
Compere by
Maa TV, Zee Telugu Anchor
- Padmini
Day, Date & Time : Sunday, November 27th, 2011 at 7.30 pm
ఆదివారము 27-11-2011, సా॥ 7.30 గం॥లకు
Venue : Ravindra Natya Mandir, Prabhadevi, Mumbai - 25.
వేదిక : రవీంద్ర నాట్య మందిర్, ప్రభాదేవి, ముంబయి
Silver Jubilee Celebrations of
S.V. CLASSES
(The Scholar's Classes)
For Donar Pass Contact
Mr. Sahadev Bhoga (Principal) Mr. Satyapal Bhoga (Vice Principal
Shop No.2, Opp. B.D.D. Chawl no. 110, Worli, Mumbai - 13.
Tel. : 24962847, 32061414. Mobile :9987578062, 9322850596.

# మహిళాశాఖ కార్యనిర్వాహక మండలి - 2011 - 12



Ponnuri Bharatalaxmi
President



Somal Lata
Secretary



T. Karunasri
Vice President



T. Aparajitha
Joint Secretary



Bhoga Jyotilaxmi
Committee Member



Nadimetla Bharati
Committee Member



P. Damayanti Devi
Committee Member



Pillamarapu Padma
Committee Member



Sangaveni Vijaya
Committee Member



Yatham Latha
Committee Member



E. Vijayalaxmi
Co. Opted Member



T. Kamala Kumari
Special Invitee



Jayalaxmi Sharma
Special Invitee



Susarla Vani Rao
Hon. Adviser



**A.V. NAGESWARA RAO**

**PRO - Shriram Chits (M) Ltd.**

*anr28@rediffmail.com*

Mob.: 98334 34572 / 9172523872

మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!

## శ్రీరామ్ చిట్స్

శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
418-419,బెజోలా కాంప్లెక్స్ సుమన్ నగర్ ఎదురుగా,
సియోన్-ట్రాంబే రోడ్, చెంబూర్ ఈస్ట్, ముంబయి-71.
ఫోన్ : +91 22 42680800-99

# Shriram Chits

Empowering People Through Prosperity

- Chit Funds
- Deposits
- Life Insurance
- General Insurance
- Personal Loans
- S.M.E. Loans
- Loans Against property
- Gold Loan
- Loan For Gold Purchase



**Shriram Chits (Maharashtra) Ltd.,**

418-419, Bezzola Complex,Opp. Suman Nagar,
Sion-Trombay Road,Chembur (E), Mumbai - 400 071
Tel.: 42680800 - 99 Fax: 42680822